## ఢిల్లీలో పార్టీ ఓటమికి కేజ్రీవాల్ అవినీతే కారణం : ఎంపి

**సంగారెడ్డి బ్యూరో, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:** ఢిల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్ కేజ్రీవాల్ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితతో కలిసి సీసాలు అమ్మి శీష్ మహల్ నిర్మించారని మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఆరోపించారు. ఆదివారం మెదక్ పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ అన్నా హజారే శిష్యుడిగా అవినీతిపై పోరాటం చేస్తానని వచ్చిన కేజ్రీవాలల్ పాలన అంతా అవినీతి బురదలో మునిగిందన్నారు. శీష్ మహల్‌లో నిర్మించిన టాయిలెట్స్‌కు రూ.50 కోట్లు ఖర్చు చేయడం ఢిల్లీ ప్రజల్లో ఆగ్రహం తెచ్చేందుకు ప్రధాన కారణంగా చెప్పారు. అవినీతి మరక ఉన్న ఏ పార్టీని ప్రజలు ఆదరించరని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో పాటు గత కేసీఆర్ ప్రభుత్వం కార్ల కొనుగోలులోనూ అవినీతికి పాల్పడిందని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ చేసిన అవినీతి, కుటుంబ పాలన నుంచి ప్రజలు దూరం పెట్టారని అన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఈ సారి కూడా కాంగ్రెస్‌కు గాడిద గుడ్డు సున్నానే వచ్చిందని రఘునందన్ రావు ఎద్దేవా చేశారు. మరో మూడు రాష్ట్రాల్లో బీజేపీ ప్రభుత్వం వస్తే కాంగ్రెస్ ముక్త్ భారత్ సాధిస్తామని చెప్పారు.




## ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పని చేశా : మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్



**అమీన్‌పూర్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:** అమీన్‌పూర్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్‌గా ఐదు సంవత్సరాలు అవకాశం కల్పించిన ప్రజలకు నిరంతరం రుణపడి ఉంటానని అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్ తెలిపారు. ఆదివారం అమీన్‌పూర్ మున్సిపాలిటీ మధురానగర్ కాలనీవాసులు ఏర్పాటు చేసిన ఆత్మీయ అభినందన సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు నరసింహ గౌడ్‌కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నరసింహ గౌడ్ మాట్లాడుతూ కాలనీ ప్రజల మోలిక వసతుల కోసం వారి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిరంతరం పని చేశానని ఆయన అన్నారు. పదవి కాలం ముగిసినా ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటానని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో మధురానగర్ కాలనీ సభ్యులు, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నూతనంగా ఎన్నికైన ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గం

## జిల్లా ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గం

**సంగారెడ్డి మున్సిపాలిటీ ఫిబ్రవరి 9 ప్రభాతవార్త**

సంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గ ఎన్నికల సమావేశం సంగారెడ్డిలోని వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో ఆదివారం నిర్వహించారు. నూతన అధ్యక్షునిగా పటాన్ చేరుకు చెందిన బెజుగం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా చీకోటి దయాకర్ (సంగారెడ్డి ), కోశాధికారిగా మాసానిపల్లి మల్లికార్జున్ ( జోగిపేట), అదనపు ప్రధాన కార్యదర్శిగా పుల్లూరి ప్రకాష్ (సంగారెడ్డి) ఎన్నికయ్యారు. ముఖ్య అతిథిగా మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తోపాజి అనంత కిషన్ హాజరై మాట్లాడుతూ.. ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో ముందుకు సాగాలని చెప్పారు. ఎన్నికల అధికారిగా రాష్ట్ర కార్యదర్శి గంప శ్రీనివాస్, పరిశీలకులుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నాకర్ వ్యవహ రించారు. సమావేశంలో వ్యవస్థాపక అధ్యక్షులు జూకంటి లక్ష్మణ్, తాజా మాజీ అధ్యక్షులు మునిగల మనిక్ ప్రభు, పట్టణ అధ్యక్షుడు కొంపల్లి విద్యాసాగర్, కార్యదర్శి నామ భాస్కర్ పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సమస్యల పరిష్కారమే లక్ష్యం



మాట్లాడుతున్న అశోక్ కుమార్

**సంగారెడ్డి మున్సిపాలిటీ ఫిబ్రవరి 9 ప్రభాతవార్త** ఉపాధ్యాయ విద్యారంగ సంక్షేమమే తమ లక్ష్యమని టిపిటిఎఫ్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి వై అశోక్ కుమార్ అన్నారు సంగారెడ్డి జిల్లా పర్యటనలో భాగంగా ఆదివారం సంగారెడ్డి పట్టణంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు నిరంతరం ఉపాధ్యాయుల వైపు నిలబడి విద్యారంగ సంక్షేమానికి పాటు పడతానని ఉపాధ్యాయ ఉద్యమాలకు బాసటగా నిలిచి రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల విద్యార్థులందరికీ నాణ్యమైన విద్య అందడానికి కృషి చేస్తానని అన్నారు. ఏపీటీఎఫ్ సీనియర్ నాయకులు సిహెచ్ .రాములు, టి పి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎం .సోమ శేఖర్, జిల్లా కోశాధికారి శ్రీనివాస్, ఎస్ సి ఎస్ టి యు ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చవాన్ సుభాన్ సింగ్, అధ్యక్షులు దుర్గయ్య నాయకులు సంజీవయ్య, విజయభాస్కర్, అశోక్, అరుణశ్రీ, సుమలత,గీతమాలిని నాజర్ పటేల్, మల్లికార్జున్, జగన్నాథ్, రవీందర్,శ్రీనివాస్ చారి తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గు రుకుల పాఠశాలల ఉపాధ్యాయులు జూనియర్ కాలేజీ లెక్చరర్లు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అమలుకాని హామీలిచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్

**బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు మంద యాదగిరి**



సమావేశంలో మాట్లాడుతున్న మంద యాదగిరి

**ధూళిమిట్ట,ఫిబ్రవరి 9,ప్రభాతవార్త** కాంగ్రెస్ పార్టీ అమలు కాని హామీలిచ్చి ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిందని బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు మంద యాదగిరి ఆరోపించారు.జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం మండలంలోని తోర్నాల గ్రామంలో కార్యకర్తలతో సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు పని చేయాలని ఆయన సూచించారు.సమావేశంలో పూర్మ వెంకట్‌రెడ్డి,నాగిళ్ళ తిరుపతిరెడ్డి,ఆకుల యాదగిరి,గ్రామశాఖ అధ్యక్షుడు గోనెపల్లి మల్లేశం,తాళ్ళపల్లి బిక్షపతి,చొప్పరి సాగర్,నాచగోని వెంకట్‌గౌడ్, గోనెపల్లి రాజు,ఆకుల కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

**చేర్యాలలో...**

మండలంలోని చుంచనకోట గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు విస్తృత సమావేశం ఏర్పాటు చేసుకున్నారు.వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలుపించుకోవాలన్నారు. సమావేశంలో మాజీ ఎంపిపి శ్రీధర్,తాజా మాజీ చేర్యాల కౌన్సిలర్ మంగోలు చంటి, మాజీ సర్పంచ్ బుచ్చిరెడ్డి తదితరులు ఉన్నారు.

## హైకోర్టు ఉత్తర్వుల మేరకు ప్యారానగర్‌లో భూసర్వే

**తహశీల్దార్ గంగాభవాని**

**గుమ్మడిదల, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:** హైకోర్టు ఉత్తర్వుల మేరకు గుమ్మడిదల మండలం ప్యారానగర్ గ్రామంలో భూ సర్వే నిర్వహించనున్నట్లు మండల తహశీల్దార్ గంగాభవాని శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. తహశీల్దార్ వెల్లడించిన వివరాల ప్రకారం ఫిబ్రవరి 13, 2025న మండల సర్వేయర్ ఆధ్వర్యంలో భూ సర్వే చేపట్టనున్నట్లు వివరించారు. ఈ సర్వే నంబర్‌లు 2, 3, 4, 27, 29, 35, 36, 39, 40, 41, 448 లోని భూముల్లో సర్వే నిర్వహించనున్నారు. సంబంధిత భూస్వాములు, రైతులు, ఆసక్తిగల చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఈ భూ సర్వేకు తప్పనిసరిగా హాజరు కావాల్సిందిగా తహసీల్దార్ గంగాభవాని విజ్ఞప్తి చేశారు.

## చేబర్తి, నర్సన్నపేటలో పశువుల చోరీ

**మర్కుక్, ఫిబ్రవరి 9 (ప్రభాతవార్త):**

మండల పరిధిలోని చేబర్తి, నర్సన్నపేట గ్రామాల్లో గుర్తుతెలియని వ్యక్తులు పశువులను చోరీచేసుకెళ్ళిన సంఘటన చోటుచేసుకుంది. మర్కుక్ ఎస్ఐ దామోదర్ తెలిపిన వివరాల ప్రకారం చేబర్తి గ్రామానికి చెందిన గ్యార శ్రీశైలంకు సంబంధించిన రెండు ఎడ్లను, నర్సన్నపేటకు చెందిన గంటి రాజిరెడ్డికి సంబంధించి రెండు ఎడ్లు, ఒక గేదెను వారి వ్యవసాయ పొలాల వద్ద శుక్రవారం రాత్రి కట్టివేయగా గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకెళ్ళారు.

దీంతో రైతులు రాజిరెడ్డి, శ్రీశైలంలు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు. సుమారు ఐదు పశువులు రూ.3 లక్షల వరకు ఉంటాయని, మా పశువులు మాకు దొరికే విధంగా చూడాలని రైతులు కోరుతున్నారు.

### రిజర్వేషన్ తెచ్చిన తర్వాతే

# స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

## మాజీ మంత్రి హరీష్‌రావు

**సిద్దిపేట,ప్రభాతవార్త ప్రతినిధి:** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలని..కులగణన పేరిట దొంగ సర్వే చేసి బిసిల సంఖ్య తగ్గించారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు.సిద్దిపేట పట్టణంలోని శ్రీ కృష్ణయాదవ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం గుర్తింపు కార్డులను పంపిణీ చేసి మాట్లాడారు. సర్వేలో ఏ ఒక్క కులానికి న్యాయం చేయలేదని 42 శాతం రిజర్వేషన్ తెచ్చిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ హయాంలో యాదవుల సంక్షేమానికి కెసిఆర్ ఎంతో కృషి చేశారని తెలిపారు.యాదవులకు ఎమ్మెల్యే సీట్లు కేటాయించిన ఘనత కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ పాలనలో యాదవులకు ఒక్క మంత్రి పదవి కూడా ఇవ్వలేదన్నారు. బిసిలకు మంత్రి వర్గంలో 42 శాతం అమలు చేయాలన్నారు. కెసిఆర్ తెలంగాణ ఆత్మగౌరవం నిలబెడితే రేవంత్‌రెడ్డి తెలంగాణ గౌరవాన్ని ఢిల్లీకి తాకట్టు పెట్టారని మండిపడ్డారు. భూము పని కావాలంటే మంత్రులు 30 శాతం కమిషన్ అడుతున్నారని భూ మాత కాదు భూమేత అన్నారు. మంత్రులకు, ఎమ్మెల్యేలకు కమిషన్‌ల మధ్య గొడవలు జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ యాదవరెడ్డి, యాదవ సంఘం ప్రతినిధులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

**అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత**

సిద్దిపేట అర్బన్ మండల పరిధిలోని మిట్టపల్లిలో ఇటీవల అగ్ని ప్రమాదంలో దగ్ధమైన ఇంటిని హరీష్‌రావు సందర్శించారు. సంఘటనపై



గుర్తింపు కార్డులను అందజేస్తున్న మాజీ మంత్రి,ఎమ్మెల్యే హరీష్‌రావు

విచారం వ్యక్తం చేసి ఆధైర్య పడొద్దు అండగా ఉంటానని తెలిపారు. ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం అందిస్తామన్నారు. అనంతరం బాధిత కుటుంబానికి రూ.50 వేల ఆర్థిక సహాయం అందించారు.

**ఘనపూర్ పంప్ హౌస్ పనుల జాప్యంపై ఆగ్రహం**

సిద్దిపేట నియోజకవర్గ పరిధిలోని నంగునూర్ మండలం ఘనపూర్‌లో నిర్మిస్తున్న ఘనపూర్ పంప్ హౌస్ నిర్మాణ పనుల జాప్యం హరీష్‌రావు అగ్రహం వ్యక్తం చేశారు. పనులు ఎందుకు జరగడం లేదని ఇరిగేషన్ అధికారులను ప్రశ్నించారు. నెల చివరి కల్లా పనులు పూర్తి అందుబాటులోకి తేవాలన్నారు.కుడి కాల్వ ద్వారా యాసంగి పంటకు సాగునీరు వారం రోజుల్లోగ చెరువుల్లో నీళ్ల రావాలన్నారు. పంప్ హౌస్ నిర్మాణం పూర్తి అయితే వాగు అవతలి గ్రామాలకు సాగు నీరు అందుతుందన్నారు. అధికారులు,నాయకులు సమన్వయంతో వెంటనే పనులు పూర్తి చేసి రైతులకు మేలు జరిగేలా చూడాలన్నారు. కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సమరానికి సమీపిస్తున్న ముహూర్తం

**సంగారెడ్డి బ్యూరో ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :**

బీసీ కమిషన్ నివేదిక సిద్ధమైన నేపథ్యం రిజర్వేషన్లు ఖరారు కానుంది. డెడికేటెడ్ కమిషన్ మూడు నెలలు పాటు బీసీ రిజర్వేషన్ల ఖరారుపై అన్ని రకాలుగా పరిశీలన చేసి నివేదికకు తుది మెరుగులు దిద్దింది. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లకు సంబంధించి క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి అందుకు అనుగుణంగా సూచనలు చేసేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వము డెడికేటెడ్ కమిషన్ను ఏర్పాటు చేసింది. ఈ కమిషన్కు చైర్మన్ గా విశ్రాంత ఐఏఎస్ అధికారి భూసాని వెంకటేశ్వర రావును ప్రభుత్వం నియమించింది. రాష్ట్ర ప్రణాళిక శాఖ సమగ్ర కుటుంబ సర్వే గణాంకాలను విడుదల చేసింది. ప్రణాళిక శాఖ సమాచారాన్ని డెడికేటెడ్ కమిషన్కు సమర్పించినట్లు మంత్రివర్గ ఉప సంఘం చైర్మన్ రాష్ట్ర మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లపై డెడికేటెడ్ కమిషన్ రాష్ట్రంలోని 10 ఉమ్మడి జిల్లాల్లో పర్యటనలు చేసి విచారణలు చేపట్టింది. వినతులను స్వీకరించడంతోపాటు అభ్యంతరాలను సైతం పరిగణలోకి తీసుకుంది. వినతులను పూర్తిస్థాయిలో డెడికేటెడ్ కమిషన్ పరిశీలించి అన్ని అంశాల గణాంకాలు క్రోడీకరించి నివేదికను సిద్ధం చేసి ప్రభుత్వానికి సమర్పించేందుకు సిద్ధమైంది. . ఈ క్రమంలోనే రాష్ట్ర ప్రభుత్వం కూడా బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించేందుకు డెడికేటెడ్ కమిషన్ను ఏర్పాటు చేసి కసరత్తు పూర్తి చేయించింది. ముందుగా ఎంపీటీసీ జెడ్పిటిసి లకు ఎన్నికలు జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. పార్టీ పరంగా జరిగే ఎన్నికలకు ప్రాధాన్యత ఇచ్చి ఆ తర్వాత పార్టీ రహిత ఎన్నికలైనా గ్రామపంచాయతీలకు ఎన్నికలు నిర్వహించే అవకాశాలు కనిపి కనిపిస్తున్నాయి. రాష్ట్రంలో సమగ్ర

**ఇప్పటికే మండలాలకు చేరిన ఎన్నికల సామాగ్రి**

**ముందుగా ఎంపీటీసీ జడ్పిటిసి స్థానాలకు ఎన్నికలు**

కుటుంబ సర్వే ప్రకారం56 శాతం బీసీలు ఉన్నందున జనాభా ప్రకారం రిజర్వేషన్లు వర్తింపజేసేలా కాంగ్రెస్ ప్రభుత్వము నిర్ణయించింది. జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటేందుకు బీసీలు సమాయత్తం అవుతున్నారు. కాగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో పలు అంశాలను ప్రచార ఆయుధాలుగా వాడుకోనుంది. సమగ్ర కుటుంబ సర్వే, ఎస్సీ వర్గీకరణ అంశాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేసి ప్రతిపక్షాలు చేసే విమర్శలను తిప్పుకొట్టేందుకు కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయించింది.

స్థానిక సంస్థల ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ లతోపాటు కులగనన ఎస్సీ వర్గీకరణ అంశాలను విస్తృత ప్రచారానికి కంకణం కట్టుకుంది. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను రెండు దశల్లో నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భావిస్తుంది. మొదటి విడతలో ఎంపీ టీసీ జెడ్పిటిసి ఎన్నికలు రెండో విడతలో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు కాంగ్రెస్ ప్రతిపాదిస్తుంది. రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలను గమనిస్తున్న వివిధ పార్టీల శ్రేణులు స్థానిక ఎన్నికలకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. గ్రామాల్లో పొలిటికల్ హీట్ పెరిగింది. సంగారెడ్డి జిల్లాలో 633 గ్రామపంచాయతీలు, 276 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన, ఎన్నికల సామాగ్రి ఇప్పటికే కొన్ని మండలాలకు చేరుకుంది.

# శ్రమకు గుర్తింపు ఏదీ?

**అలుపెరుగకుండా పనిచేస్తున్నా అందని జీతాలు**

**ఇబ్బందులు ఎదుర్కుంటున్నా కనికరించని ప్రభుత్వం**

**ఈ-పంచాయతీ ఆపరేటర్ల ఆవేదన**

**జగదేవ్‌పూర్, ఫిబ్రవరి 9 (ప్రభాతవార్త):**

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సిద్ధించిన నాటి నుండి నేటి వరకు దాదాపు 10 సంవత్సరాల కాలంగా ఈ-పంచాయతీ వ్యవస్థలో కంప్యూటర్ ఆపరేటర్లు విధులు నిర్వహిస్తున్నప్పటికీ ప్రభుత్వం తమ శ్రమను గుర్తించడంలేదని పలువురు ఈ-పంచాయతీ ఆపరేటర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీరాజ్ వ్యవస్థకు సంబంధించిన అన్ని రకాల పనులను అంతర్జాలంలో నమోదు చేయడంలో కీలక భూమికను పోషిస్తున్నామని, ప్రస్తుత ప్రభుత్వం తీసుకువచ్చిన సంక్షేమ పథకాల అమలులో ప్రజా పాలన కార్యక్రమానికి సంబంధించి వివరాలను రాత్రనక పగలనక అంతర్జాలంలో నమోదు చేస్తూ సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ఇటీవల ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల సర్వే, రేషన్‌కార్డు లబ్ధిదారుల వివరాలను అంతర్జాలంలో నమోదు చేయడంతో పాటు ఎంపిడిఓ కార్యాలయానికి సంబంధించిన ఓటరు జాబితాతో పాటు అన్ని పనులను ఈ-పంచాయతీ ఆపరేటర్లము అయిన మేము చేయడం జరుగుతుందన్నారు. అలుపెరుగకుండా పనిచేస్తున్న తమకు గత నాలుగైదు నెలలుగా వేతనాలు రాకపోవడంతో తమ కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నాయని పేర్కొన్నారు.

తాము ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నా సెలవు రోజుల్లో సైతం విధులు నిర్వహిస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాల వివరాలను అంతర్జాలంలో నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఇంత చేస్తున్న తమకు ఎలాంటి గుర్తింపు లేదని, ప్రస్తుత ప్రభుత్వమైనా తమ శ్రమను గుర్తించి వేతనాలు చెల్లించడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతున్నారు. ఇదిలా ఉండగా గతంలో క్లస్టర్ వారీగా వేతనాలు గ్రామపంచాయతీ నిధుల నుండి తీసుకోవడం జరిగిందని, ప్రస్తుతం గ్రామపంచాయతీల్లో నిధులు లేకపోవడంతో ప్రభుత్వమే గత ఐదు నెలల క్రితం నేరుగా వేతనాలు అందిస్తామని తమ వివరాలను పైస్థాయి అధికారులు తీసుకున్నప్పటికీ ఇంత వరకు వేతనాలు ఇవ్వలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి తమకు రావాల్సిన వేతనాలు వెంటనే చెల్లించాలని కోరారు.

## మృతుని కుటుంబానికి లక్ష్మీ ఫౌండేషన్ చేయూత

**గజ్వేల్, ఫిబ్రవరి 9 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 4వ వార్డుకు చెందిన నర్సి చంద్రయ్య అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న లక్ష్మీ ఫౌండేషన్ చైర్మన్, తాజా మాజీ కౌన్సిలర్ మర్కంటి వరలక్ష్మి కనకయ్య బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో 16వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు డాకని బిక్షపతి, 4వ వార్డు అధ్యక్షుడు ఎక్కలదేవి కనకరాజుయాదవ్, 3వ వార్డు అధ్యక్షుడు శ్రీరామ్ మల్లేశం, గజ్వేల్ సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ మహాసభలను జయప్రదం చేయండి

**గజ్వేల్ టౌన్, ఫిబ్రవరి 9 (ప్రభాతవార్త):** ఈనెల 21, 22 తేదీల్లో సిద్దిపేట పట్టణంలో జరిగే ఎస్ఎఫ్ఐ జిల్లా 6వ మహాసభలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ గజ్వేల్ డివిజన్ కార్యదర్శి కోనేరు ప్రవీణ్ కోరారు. ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం అవిశ్రాంత పోరాటాలు నిర్వహిస్తున్న విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ అన్నారు. ఈ మహాసభలలో విద్యావంతులు, మేధావులు, విద్యార్థి ప్రతినిధులతో సమస్యలపై చర్చలు జరిపి భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవడం జరుగుతుందన్నారు. మహాసభలకు విద్యార్థులు పెద్దసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు అభికృష్ణ, వంశీ, అరుణ్‌కుమార్, దాసరి వికాస్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి కేటీఆర్‌ను కలిసిన ఎమ్మెల్యే సునీతారెడ్డి

**నర్సాపూర్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** ఎమ్మెల్యే సునీతా రెడ్డి, టిఆర్ఎస్ యువ నాయకులు సంతోష్ రెడ్డిలు ఆదివారం నాడు తెలంగాణ భవన్‌లో టిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నర్సాపూర్ నియోజకవర్గంలోని పరిస్థితులను కేటిఆర్‌కు వివరించారు. ఈ మేరకు ఆయన ఎమ్మెల్యే సునీతా రెడ్డికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.

## ఎమ్మెల్సీగా ఉద్యమ నేతను గెలిపిద్దాం

**గజ్వేల్ టౌన్, ఫిబ్రవరి 9 (ప్రభాతవార్త):** కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా వై.అశోక్‌కుమార్‌ను గెలిపించాలని టిపిటిఎఫ్ గజ్వేల్ జోన్ కన్వీనర్ జల్లల శ్రీనివాస్, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు వలీఅహ్మద్‌లు కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గజ్వేల్‌లోని లక్ష్మీప్రసన్న, సిరి, ఎలైట్ కాలనీల్లో ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్సీ అభ్యర్థి అశోక్‌కుమార్ తెలంగాణ ఉద్యమంలో ఉద్యోగ జేఏసిలో ప్రముఖ పాత్ర వహించారని, ఉమ్మడి మెదక్ జిల్లాలోని డిఎస్సీలలో జరిగినటువంటి పొరపాట్లను అధికారుల చేత సర్దించడంలో ప్రముఖ పాత్ర పోషించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు సత్యనారాయణ, రాంచంద్రం, టిపిటిఎఫ్ సీనియర్ నాయకులు రామచంనరదం, రాజులు, పంబాల ఎల్లయ్య, శంకర్, నాగరాజు, గోవర్ధన్‌రెడ్డి, పర్వతం నర్సయ్య, అక్కారం సత్తయ్య, విద్యాసాగర్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## సిఎం కప్ టోర్నమెట్ విజయవంతం

**విజేతలకు బహుమతులు పంపిణీ**

**నర్సాపూర్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:**

నర్సాపూర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళశాల మైదానంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సిఎం కప్ 2025 గ్రెస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ ఆదివారంతో విజయవంతంగా ముగిసింది. ఈ సిఎం కప్ క్రికెట్ టోర్నమెంట్ శ్రీ చైతన్య జట్టుకు బహుమతుల పంపిణి కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడు, నియోజక వర్గ ఇంచార్జి ఆవుల రాజీ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ సందర్భంగా క్రికెట టోర్నమెంట్లో విజేతలైన జట్టులకు ముఖ్యఅతిథుల చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. సిఎం కప్ క్రికెట్ టోర్నమెంట్‌లో ఆదివారం గ్రాండ్ ఫైనల్ మ్యాచ్ ఉత్సహాబరితంగా కొనసాగింది. ఉదయం 11 గంటలకు ప్రారంభమైన ఈ ఫైనల్ మ్యాచ్ సాయంత్రం ఐదు గంటల వరకు ఉత్కంఠ భరితంగా సాగింది.ఈ క్రికెట్ టోర్నమెంట్లో ఆటగాళ్ల అద్భుత ప్రదర్శనను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అథితులుగా ఆంజనేయులు గౌడు, నియోజకవర్గ ఇంచార్జి ఆవుల రాజీరెడ్డిలు మాట్లాడుతు క్రీడాకారులను ప్రోత్సహించెందుకు ఈ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగిందని అన్నారు. క్రికెట్ క్రీడ పోటీల్లో గెలుపు ఒటమి చెందామని కృంగిపోకుండా పట్టుదల వీడకుండా క్రీడాపోటీలో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. అందరి కృషితో ఈ సిఎం గ్రేస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ విజయవంతం చేసినందులకు నిర్మాహకులకు ప్రనత్యేక శుభాకాంక్షలు తెలిప అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడు, నర్సాపూర్ ఇంచార్జి ఆవుల రాజీరెడ్డి, క్రికెట్ టోర్నమెంట్ నిర్వహకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రిజ్వాన్, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ రషీద్, మండల మైనార్టీ అధ్యక్షుడు ఆజ్మీత్, మాజీ ఎంపిపిలు జ్యోతి సురేష్ నాయక్, శ్రీనివాస్ గౌడు, లలిత నర్సింగ్ నాయక్, మండల పార్టీ అధ్యక్షులు మల్లేశం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఆంజనేయులు గౌడు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వ్యక్తుల కంటే సంఘం గొప్పది

**జిల్లా అధ్యక్షులు : ఇంద్రసేనారెడ్డి**



పిఆర్‌టియు జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**సిద్దిపేట అర్బన్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :**

1971లో సామల యాదగిరి స్థాపించిన పిఆర్‌టియు సంఘం సాధారణ ఉపాధ్యాయునికి ఎన్నో సౌకర్యాలను సమకూర్చేలా..విద్యారంగ పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తుందని పిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు మల్లుగారి ఇంద్రసేనారెడ్డి అన్నారు. పిఆర్‌టియు 54వ ఆవిర్భావ తినోత్సవం సందర్భంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని పిఆర్‌టియు భవనంలో పిఆర్‌టియు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల సాధ నకు పిఆర్‌టియు నిరంతరం కృషి చేస్తూ ఎన్నో విజయాలను సాధించిందన్నారు. ఉపాధ్యాయ, ఉద్యోగులకు మెరుగైనా పిఆర్‌సిని అందించడానికి పిఆర్‌టియు చేసిన కృషి చాల గొప్పదన్నారు. ఉపాధ్యాయుల, విద్యారంగ పరిరక్షనే పిఆర్‌టియు లక్ష్యమన్నారు. వ్యక్తుల కంటే సంఘం చాలా గొప్పదని పలు ఉపాధ్యాయ సంఘాలు బలపరిచిన పిఆర్‌టియు అధికారిక అభ్యర్థిని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించుకుందామన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదరాసుపల్లి శశిధర్ శర్మ తదితరులు మాట్లాడారు. అనంతరం సంఘంలో దశాబ్దాల కాలంగా విశేష సేవలు అందించి ఇటీవల పదవి విరమణ పొందిన నాయకులను శాలువాలతో ఘనంగా సత్కారించారు. కార్యక్రమంలో పిఆర్‌టియు రాష్ట్ర,జిల్లా ప్రతినిధులు నర భాస్కర్‌రెడ్డి, పాతూరు సుజాత, నీలం శ్రీనివాస్, ఆస లక్ష్మణ్, అనిల్‌కుమార్, పాతూరి రమాదేవి, ఎల్లంకి అనిత, అనిల్‌కుమార్, రామచంద్రారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, పార్థసారధి, వెంకటేష్, వెంకట్రామిరెడ్డి, వెంకటరమణ, వెంకట నర్సారెడ్డి, శ్రీశైలం, జైపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కిటకిటలాడిన మల్లన్న ఆలయం



స్వామి వారి సన్నిధికి తరలివచ్చిన భక్తులు

**కొమురవెల్లి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారి క్షేత్రం 4వ వారం సందర్భంగా భక్తుల భారీగా తరలిరావడంతో కిటకిటలాడింది. భక్తులు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకొని పరవశించి పోయారు. గుట్టపై ఉన్న శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకొని పట్నాలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించి ఒడి బియ్యం పోసి మొక్కులు చెల్లించుకున్నారు. గంగరేగు చెట్టు వద్ద ముడుపులు తదితర మొక్కులు తీర్చుకోవడంతో పాటు కొరికలు తీర్చాలని స్వామివారిని వేడుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ఈవో రామాంజనేయులు తగు ఏర్పాట్లు చేసి పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. కార్యక్రమంలో ఎఈవో బుద్ది శ్రీనివాస్, ఆలయ ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్, అలయ సిబ్బంది, అర్చకులు తదితరులు పాల్గొన్నారు. జాతర సంతర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జగరకుండా హుస్నాబాద్ ఏసీపీ సతీష్ ఆధ్వర్యంలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**కౌడిపల్లి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కౌడిపల్లి గ్రామ ఉన్నత పాఠశాలలో విద్య నభ్యసించి 36 యేండ్ల తర్వాత 1987-88 బ్యాచ్‌కి చెందిన విద్యార్థులు ఆదివారం నాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో పూర్వ విద్యార్థుల ఆపూర్వ ఆత్మీయ సమ్మేళనోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. నాడు విద్యాబుద్ధులు నేర్పిన గురువులైన ఎం. పుండరీకం గౌడు, కె. రాములు, ఖాజ మహమ్మద్ హుస్సేన్ అలీలను సాగరంగా సమావేశ వేదికపైకి ఆహ్వానించి, విద్యార్థుల కుటుంబ సమేతంగా పరిచయలను చేసుకున్న తర్వాత గురువులకు పూల మాలలు వేసి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. కాగా సమావేశ ప్రారంభానికి ముందుగా ఆకాల మృతి చెంది తోటి విద్యార్థులకు, గురువులకు 2 నిమిషాల పాటు మౌనం పాటించి, సమావేశాని కొనసాగించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతు అప్పట్లో ఉమ్మడి జిల్లాలోనే కౌడిపల్లి ఉన్నత పాఠశాలకు మంచి గుర్తింపు తోపాటు రా ష్ట్రంలోనే ఉత్తమ పాఠశాలగా గుర్తింపు వచ్చినందులకు నాటి ప్రధానోపాధ్యాయులు చలమయ్యదేనని వారు కొనియాడారు. 36 యేండ్ల క్రితం క్రమశిక్షణకు మారుపేరుగా కౌడిపల్లి ఉన్నత పాఠశాల ఉండేదని వారు గుర్తు చేశారు. గురువులకు గౌరవం ఇచ్చి, వేదికపై శాలువాలతో సన్మానం చేయడం ఎంతో గర్వంగా ఉందని వారు అన్నారు. తోటి మి త్రులు ఆ నాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటు, తమ కుటుంబ సభ్యులను పరిచయం చేసుకోని ఆత్మీయ సమ్మేళనోత్సవాని చాల సంతోషంగా జరుపుకున్నారు. ఈసమ్మేళనంలో 56 మంది విద్యార్థులకు గాను దాదాపుగా 40 మంది విద్యార్థులు, వారి కుటుంబ సభ్యులు హాజర్ అయ్యి సమ్మేళన కార్యక్రమాన్ని విజయ వంతం చేశారు. ఉష శ్రీ విద్యార్థిని గురువుల సేవలను గుర్తు చేసుకుంటు 3 కేజీల కేక్‌ను గురువుల చేత కట్ చేయించి, అందరికి పంపిణి చేసి ఒక పండుగ వాతావరణంగా మార్చి వేశారు. ఈ కార్యక్రమంలో 1987-88 బ్యాచ్ విద్యార్థులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ


సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేస్తున్న దృశ్యం

**హుస్నాబాద్‌టౌన్, ఫిబ్రవరి9, ప్రభాతవార్త:**హుస్నాబాద్ పట్టణ కేంద్రానికి చెందిన పలువురు గతంలో అనారోగ్యానికి గురై ప్రయివేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది అయిన ఖర్చులను ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా మంజూరైన చెక్కులను ఆదివారం రోజున లబ్దిదారులైన ముడికె సంపత్ రూ 60వేలు,బండి మౌనిక రూ 35వేలు,బొల్లి చందర్ రూ 30వేలు, ఇంద్రాల జ్యోతి 18వేలు,హుస్సెన్‌కు రూ 15వేలు,శివరాంకు రూ 20వేలతో పాటు మరికొంత మందికి మంజూరైన చెక్కులను మాజీ కౌన్సిలర్లు వల్లపు రాజు,పున్న సది,బూరుగు కిష్టస్వామిలు పంపిణీ చేశారు.

## ప్రగతి ధర్మారంలో పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


ప్రగతి ధర్మారం లో కలుసుకున్న పూర్వవిద్యార్థులు

**రామాయంపేట మున్సిపాలిటీ, ఫిబ్రవరి 9**, ప్రభాతవార్త ః రామాయంపేట మండలం ప్రగతి ధర్మారం గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 2010-11 సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జరిగింది. విద్యార్థులకు చదువు చెప్పిన అప్పటి ఉపాధ్యాయులను విద్యార్థులు సన్మానించారు. పదేళ్లక్రితం విడిపోయిన విద్యార్థులు తమ పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. తమలో తమకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా ఒకరినొకరం అందరం కలిసి సహాయం చేసుకుంటామని విద్యార్థులు తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్‌రావు, టీచర్లు సాయిరెడ్డి, పరమేశ్వం తదితరులపాల్గొన్నారు.

## కేటీఆర్ సభను ప్రజలు బహిష్కరించాలి

**కొడంగల్ రూరల్, ఫిబ్రవరి9 ప్రభాతవార్త:** .పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. కోడంగల్ లోని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పది సంవత్సరాల కాలం రాష్ట్రంలో అధికారంలో ఉండి కోడంగల్ నియోజకవర్గానికి జిల్లాకు ఒక్క పని అంటే ఒక్క పని కూడా పూర్తి చేయలేదని అన్నారు, కోడంగల్, పరిగి, నారాయణపేట, మక్తల్ నియోజకవర్గం రైల్వే లైన్ కేంద్రమంత్రి పొడియప్ప ద్వారా 50 శాతం నిధులు మంజూరు చేయిస్తే హరీష్ రావు సిద్దిపేటకు తీసుకువెళ్లారన్నారు, మహబూబ్ నగర్, వికారాబాద్ జిల్లాలలో ఏ నియోజకవర్గంలో కూడా బిఆర్ఎస్ ఒక్క స్థానాన్ని కూడా గెలవలేదన్నారు, మహబూబ్ నగర్ జిల్లా అభివృద్ధిపై చిత్తశుద్ధి లేకపోవడంతో ఎన్నికల్లో ఓడించారన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో 6 గ్యారంటీలు ఇస్తామని చెప్పిన విధంగానే ఒక్కొక్కటి అమలు చేస్తుందన్నారు, ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించిందన్నారు, గతంలో బిల్లులు కట్టకపోతే లైన్మెన్లు కరెంటు తొలగించేదని ఇప్పుడు ఉచిత కరెంటు ఇవ్వడంతో అలాంటి సమస్య లేదన్నారు, గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఒక్కటి కూడా ఇవ్వలేదని అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం 32వేల ఇండ్లను కోడంగల్ నియోజకవర్గంలో ఇచ్చామన్నారు, ప్రాణహిత చేవెళ్ల ద్వారా పరిగి వరకు కాలువ ద్వారా నీళ్లు తీసుకురావాలని ప్రాజెక్టు నిర్మాణం జరుగుతుంటే కొండపోచమ్మ పేరుతో మీ ప్రాంతానికి తీసుకువెళ్లి ఈ ప్రాంతాన్ని ఏడారిగా మార్చారన్నారు, కొడంగల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలనే ఆలోచనతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుకు కృషి చేస్తుంటే కేటీఆర్ కలెక్టర్ ను చంపించాలని ప్రయత్నం చేశారని ఆరోపించారు, బిజెపి , బిఆర్ఎస్ రెండు ఒకే ఏ జెండాతో పనిచేస్తున్నాయన్నారు, ఈ కార్యక్రమంలో నారాయణపేట గ్రంధాలయ చైర్మన్ వార్ల విజయ్ కుమార్. మార్కెట్ కమిటీ చైర్మన్ పట్నం అంబయ్య గౌడ్. కోడంగల్ మండల అధ్యక్షులు నందారం ప్రశాంత్. యువజన కాంగ్రెస్ జాతీయ కోఆర్డినేటర్ కృష్ణంరాజు. ఎండి. యూసుఫ్. దౌల్తాబాద్ మండల అధ్యక్షులు వెంకట్ రావు. కాంగ్రెస్ నాయకులు మున్నీర్. రాజేందర్ రెడ్డి. రఘువర్ధన్ రెడ్డి. ఉషా రాణి.శంకర్ నాయక్. ఎస్ఎం. గౌసన్. సోమశేఖర్. ఆసిఫ్ ఖాన్. బాల్ రాజు. నర్సింలు గౌడ్. రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వెంకమ్మగూడలో మల్లన్న కళ్యాణోత్సవం

**షాబాద్, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త:** మండల పరిధిలోని వెంకమ్మగూడ గ్రామంలో మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవాన్ని ఆదివారం కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలను అలంకరించుకొని గ్రామపురవీధుల గుండా శివసత్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాల మధ్య భారీ ఊరేగింపు నిర్వహించారు. ఆటపాటలు కేరింతల మధ్య బోనాలతోపాటు తొట్టెల ఊరేగింపు చేపట్టారు. డప్పు వాయిద్యాల మధ్య స్వామి వారి ఆలయం వద్దకు భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకొని నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

## తెలంగాణ గౌరవాన్ని ఢిల్లీకి తాకట్టు పెట్టారు
### మాజీ మంత్రి హరీష్‌రావు

**సిద్దిపేట,ప్రభాతవార్త ప్రతినిధి:**కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలని..కులగణన పేరిట దొంగ సర్వే చేసి బిసిల సంఖ్య తగ్గించారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు.సిద్దిపేట పట్టణంలోని శ్రీ కృష్ణయాదవ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం గుర్తింపు కార్డులను పంపిణీ చేసి మాట్లాడారు. సర్వేలో ఏ ఒక్క కులానికి న్యాయం చేయలేదని 42 శాతం రిజర్వేషన్ తెచ్చిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ హయాంలో యాదవుల సంక్షేమానికి కెసిఆర్ ఎంతో కృషి చేశారని తెలిపారు.యాదవులకు ఎమ్మెల్యే సీట్లు కేటాయించిన ఘనత కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ పాలనలో యాదవులకు ఒక్క మంత్రి పదవి కూడా ఇవ్వలేదన్నారు. బిసిలకు మంత్రి వర్గంలో 42 శాతం అమలు చేయాలన్నారు. కెసిఆర్ తెలంగాణ ఆత్మగౌరవం నిలబెడితే రేవంత్‌రెడ్డి తెలంగాణ గౌరవాన్ని ఢిల్లీకి తాకట్టు పెట్టారని మండిపడ్డారు. భూము పని కావాలంటే మంత్రులు 30 శాతం కమిషన్ అడుతున్నారని భూ మాత కాదు భూమేత అన్నారు. మంత్రులకు,ఎమ్మెల్యేలకు కమిషన్‌ల మధ్య గొడవలు జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ యాదవరెడ్డి, యాదవ సంఘం ప్రతినిధులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**సిద్దిపేట అర్బన్,ప్రభాతవార్త ప్రతినిధి:** మండల పరిధిలోని మిట్టపల్లిలో ఇటీవల అగ్ని ప్రమాదంలో దగ్ధమైన ఇంటిని హరీష్‌రావు సందర్శించారు. సంఘటనపై విచారం వ్యక్తం చేసి ఆధైర్య పడొద్దు అండగా ఉంటానని తెలిపారు. ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం అందిస్తామన్నారు. అనంతరం బాధిత కుటుంబానికి రూ.50 వేల ఆర్థిక సహాయం అందించారు.ఘనపూర్ పంప్ హౌస్‌పనుల జాప్యంపై ఆగ్రహంసిద్దిపేట నియోజకవర్గ పరిధిలోని నంగునూర్ మండలం ఘనపూర్‌లో నిర్మిస్తున్న ఘనపూర్ పంప్ హౌస్ నిర్మాణపనుల జాప్యం హరీష్‌రావు అగ్రహం వ్యక్తం చేశారు. పనులు ఎందుకు జరగడం లేదని ఇరిగేషన్ అధికారులను ప్రశ్నించారు. నెల చివరి కల్లా పనులు పూర్తి అందుబాటులోకి తేవాలన్నారు.కుడి కాల్వ ద్వారా యాసంగిపంటకు సాగునీరు వారం రోజుల్లోగ చెరువుల్లో నీళ్లు రావాలన్నారు. పంప్ హౌస్ నిర్మాణం పూర్తి అయితే వాగు అవతలి గ్రామా లకు సాగునీరుఅందుతుందన్నారు. అధికారులు,నాయకులు సమన్వయంతో వెంటనే పనులు పూర్తి చేసి రైతులకు మేలు జరిగేలా చూడాలన్నారు. కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు,నాయకులు పాల్గొన్నారు.

# డంపు యార్డ్‌కు వ్యతిరేకంగా పోరాటం ఉధృతం

**-గ్రామాలలో ఎందుకు సభలు నిర్వహించలేదు**
**-పిసిబి, ఫారెస్ట్ అధికారులు ఎక్కడ నిద్రపోతున్నారు**
**-పోలీసు చెక్ పోస్టులను వెంటనే ఎత్తి వేయాలి**
**-సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె. రాజయ్య**

**గుమ్మడిదల, ఫిబ్రవరి9 ప్రభాతవార్త:** గత వారం రోజుల నుంచి ప్యారానగర్ డంపు యార్డ్‌కు వ్యతిరేకంగా జరుగుతున్న ప్రజా పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె. రాజయ్య అన్నారు. ఆదివారం గుమ్మడిదలకు వచ్చిన సందర్భంగా స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. గత వారం రోజుల నుంచి ప్యారానగర్ డంపు యార్డ్‌కు వ్యతిరేకంగా అనేక గ్రామాల ప్రజలు వివిధ రూపాలలో ప్రత్యక్ష ఆందోళనలు, పోరాటం చేస్తుంటే జిల్లా కలెక్టర్ ఎందుకు పర్యటన చేయలేదని, కనీసం ఒక్క జిల్లా అధికారి కూడా ఎందుకు పర్యటన చేయట్లేదని, ఏం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. ప్రజలు బాధలతో రోడ్ల మీదకు వచ్చి నిరసన చేస్తుంటే కంటికి కనిపించడం లేదా అని ఆయన సూటిగా ప్రశ్నించారు. అనేక గ్రామాల ప్రజలు ఆందోళన చెందుతుంటే గ్రామాలలో సభలు ఎందుకు నిర్వహించలేదని, ప్రజలకు వాస్తవాలు ఎందుకు చెప్పడం లేదని అన్నారు. గ్రామ సభలు పెట్టకుండా, ప్రజలకు వాస్తవాలు చెప్పకుండా డంపు యార్డ్ ఆగ మేఘాల మీద పోలీసుల ద్వారా బందోబస్తు పెట్టి నిర్మిస్తున్నారంటే ఏదో దాగి ఉందని అర్థం కాదా?, ఏమి సమస్య లేకపోతే ఇంత పోలీసు నిర్బంధం ఎందుకని ఆయన ప్రశ్నించారు. గ్రామాలలో ఎందుకు గ్రామ సభలు పెట్టి ప్రజలను చైతన్యం చేయలేదని, ఉన్న విషయాలు ఎందుకు వివరించడం లేదని ఆయన ప్రశ్నించారు. జిల్లాలో అసలు అధికారులు ఉన్నారా అని డౌటుగా ఉందని, ఇప్పటివరకు ఉన్నత అధికారులు ఎవరూ రాకపోవడం చాలా విచారకరమని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏమో ప్రజల వద్దకు పాలన అని చెప్తున్నప్పటికీ మరి ఇంత పెద్ద సమస్య మీద అనేక గ్రామాల ప్రజలు ఆందోళన చెందుతుంటే ఎందుకు అధికారులు రావడం లేదని ప్రశ్నించారు. విషయం ఏదో దాగి ఉన్నది అనే కదా అని అర్థమవుతుందని ఆయన అన్నారు. ప్రజలు పోరాటాలు చేస్తుంటే ఈ రెండు శాఖలు కండ్లు అప్పగించి ఎందుకు చూస్తున్నారని ప్రశ్నించారు. డంప్ యార్డ్‌కు వ్యతిరేకంగా జరిగే పోరాటంలో సీపీఎం అండగా ఉంటుందని, అండదండలు ఇస్తుందని, ప్రత్యక్షంగా పోరాటంలో పాల్గొంటుందని ఆయన అన్నారు.

# అనంతసాగర్‌లో ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**కొండాపూర్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:** 22 ఏళ్ల తర్వాత కలుసుకున్న 2003వ సంవత్సరం పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు. కొండాపూర్ మండలంలోని అనంతసాగర్‌లో సత్య వివాహ వేదికలో ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారి శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. 22 సంవత్సరాల పేగు బంధం కాదు, రక్త బంధం అసలే కాదు, ఎవరూ ముడి వేయకుండా ముడిపడిన బంధం ఇది అన్నారు. 22 ఏళ్ళ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అన్నారు. తాను పనిచేసిన పాఠశాలలో విద్యార్థులంతా 22 ఏళ్ల తర్వాత అనంతసాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2002-03 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఒకే చోట కలవడం ఆనందంగా ఉందన్నారు. తాము చదువు చెప్పిన విద్యార్థులు నేడు ఉద్యోగాల్లో, వ్యాపార రంగంలో మంచిగా స్థిరపడటాన్ని తాము ఎంతో సంతోషిస్తున్నామన్నారు. పూర్వ విద్యార్థులు ఒకరినొకరు కలుసుకొని తమ కుటుంబ యోగక్షేమాలు అడిగి తెలుసుకొని, తమ చిన్ననాటి జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ ఆత్మీయ ప్రేమతో పలకరించుకున్నారు. మధుర జ్ఞాపకాలతో మైమరిచిపోయారు. తమ స్కూల్ డేస్ జ్ఞాపకాలతో చిన్నపిల్లల్లా మారి పాటలకు గెంతులేసి ఆనందంలో మునిగితేలారు. తమకుచదువులు చెప్పిన గురువులను శాలువాలు, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగభూషణం,రవి,మానయ్య, ఆనందం, కృష్ణయ్య, వినోద్, చంద్రయ్య, బక్కయ్య, అశోక్, ఆగమయ్య, పూర్వ విద్యార్థులు ఉన్నారు.


పూర్వ విద్యార్థుల సమ్మేళనం దృశ్యం

## ఎస్ఎఫ్ఐ మహాసభలను జయప్రదం చేయండి

**గజ్వేల్ టౌన్, ఫిబ్రవరి 9 (ప్రభాతవార్త):**
ఈనెల 21, 22 తేదీల్లో సిద్దిపేట పట్టణంలో జరిగే ఎస్ఎఫ్ఐ జిల్లా 6వ మహాసభలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ గజ్వేల్ డివిజన్ కార్యదర్శి కోనేరు ప్రవీణ్ కోరారు. ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం అవిశ్రాంత పోరాటాలు నిర్వహిస్తున్న విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ అన్నారు. ఈ మహాసభలలో విద్యావంతులు, మేధావులు, విద్యార్థి ప్రతినిధులతో సమస్యలపై చర్చలు జరిపి భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవడం జరుగుతుందన్నారు. మహాసభలకు విద్యార్థులు పెద్దసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు అభికృష్ణ, వంశీ, అరుణ్‌కుమార్, దాసరి వికాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీగా ఉద్యమ నేతను గెలిపిద్దాం

**గజ్వేల్ టౌన్, ఫిబ్రవరి 9 (ప్రభాతవార్త):**కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా వై.అశోక్‌కుమార్‌ను గెలిపించాలని టిపిటిఎఫ్ గజ్వేల్ జోన్ కన్వీనర్ జల్లల శ్రీనివాస్, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు వలీఅహ్మద్‌లు కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గజ్వేల్‌లోని లక్ష్మీప్రసన్న, సిరి, ఎలైట్ కాలనీల్లో ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్సీ అభ్యర్థి అశోక్‌కుమార్ తెలంగాణ ఉద్యమంలో ఉద్యోగ జేఏసిలో ప్రముఖ పాత్ర వహించారని, ఉమ్మడి మెదక్ జిల్లాలోని డిఎస్సీలలో జరిగినటువంటి పొరపాట్లను అధికారుల చేత సర్దించడంలో ప్రముఖ పాత్ర పోషించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు సత్యనారాయణ, రాంచంద్రం, టిపిటిఎఫ్ సీనియర్ నాయకులు రామచంనరదం, రాజులు, పంబాల ఎల్లయ్య, శంకర్, నాగరాజు, గోవర్ధన్‌రెడ్డి, పర్వతం నర్సయ్య, అక్కారం సత్తయ్య, విద్యాసాగర్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

### మాజీ మంత్రి కేటీఆర్‌ను కలిసిన ఎమ్మెల్యే సునీతారెడ్డి

**నర్సాపూర్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:**ఎమ్మెల్యే సునీతా రెడ్డి, టిఆర్ఎస్ యువ నాయకులు సంతోష్ రెడ్డిలు ఆదివారం నాడు తెలంగాణ భవన్‌లో టిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నర్సాపూర్ నియోజక వర్గంలోని పరిస్థితలను కేటిఆర్‌కు వివరించారు. ఈ మేరకు ఆయన ఎమ్మెల్యే సునీతా రెడ్డికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.

## ఘనపూర్ పంప్ హౌస్ పనుల జాప్యంపై ఆగ్రహం

సిద్దిపేట నియోజకవర్గ పరిధిలోని నంగునూర్ మండలం ఘనపూర్‌లో నిర్మిస్తున్న ఘనపూర్ పంప్ హౌస్ నిర్మాణ పనుల జాప్యం హరీష్‌రావు అగ్రహం వ్యక్తం చేశారు. పనులు ఎందుకు జరగడం లేదని ఇరిగేషన్ అధికారులను ప్రశ్నించారు. నెల చివరి కల్లా పనులు పూర్తి అందుబాటులోకి తేవాలన్నారు.కుడి కాల్వ ద్వారా యాసంగి పంటకు సాగునీరు వారం రోజుల్లోగ చెరువుల్లో నీళ్లు రావాలన్నారు. పంప్ హౌస్ నిర్మాణం పూర్తి అయితే వాగు అవతలి గ్రామాలకు సాగు నీరు అందుతుందన్నారు. అధికారులు,నాయకులు సమన్వయంతో వెంటనే పనులు పూర్తి చేసి రైతులకు మేలు జరిగేలా చూడాలన్నారు. కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు,నాయకులు పాల్గొన్నారు.

## దౌల్తాబాద్ పాఠశాల లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**హత్నూర ఫిబ్రవరి 9 ప్రభాతవార్త** హత్నూర మండలం దౌల్తాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 1982 83 సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థుల సమావేశం ఆదివారం దౌల్తాబాద్ సమీపంలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. 42 సంవత్సరాల తర్వాత నిర్వహించిన, సమావేశంలో అప్పటి పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఉపాధ్యాయులకు సన్మానం చేయడంతో పాటు పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు .

## వ్యక్తుల కంటే సంఘం చాలా గొప్పది
### జిల్లా అధ్యక్షులు : ఇంద్రసేనారెడ్డి

సిద్దిపేట అర్బన్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :1971లో సామల యాదగిరి స్థాపించిన పిఆర్‌టియు సంఘం సాధారణ ఉపాధ్యాయునికి ఎన్నో సౌకర్యాలను సమకూర్చేలా..విద్యారంగ పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తుందని పిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు మల్లుగారి ఇంద్రసేనారెడ్డి అన్నారు. పిఆర్‌టియు 54వ ఆవిర్భావ తినోత్సవం సందర్భంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని పిఆర్‌టియు భవనంలో పిఆర్‌టియు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల సాధ నకు పిఆర్‌టియు నిరంతరం కృషి చేస్తూ ఎన్నో విజయాలను సాధించిందన్నారు. ఉపాధ్యాయ, ఉద్యోగులకు మెరుగైనా పిఆర్‌సిని అందించడానికి పిఆర్‌టియు చేసిన కృషి చాల గొప్పదన్నారు. ఉపాధ్యాయుల, విద్యారంగ పరిరక్షనే పిఆర్‌టియు లక్ష్యమన్నారు.వ్యక్తుల కంటే సంఘం చాలా గొప్పదని పలు ఉపాధ్యాయ సంఘాలు బలపరిచిన పిఆర్‌టియు అధికారిక అభ్యర్థిని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించుకుందామన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదరాసుపల్లి శశిధర్ శర్మ తదితరులు మాట్లాడారు. అనంతరం సంఘంలో దశాబ్ధాల కాలంగా విశేష సేవలు అందించి ఇటీవల పదవి విరమణ పొందిన నాయకులను శాలువాలతో ఘనంగా సత్కారించారు. కార్యక్రమంలో పిఆర్‌టియు రాష్ట్ర,జిల్లా ప్రతినిధులు నర భాస్కర్‌రెడ్డి, పాతూరు సుజాత, నీలం శ్రీనివాస్, ఆస లక్ష్మణ్, అనిల్‌కుమార్, పాతూరి రమాదేవి, ఎల్లంకి అనిత, అనిల్‌కుమార్, రామచంద్రారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, పార్థసారధి, వెంకటేష్, వెంకట్రామిరెడ్డి, వెంకటరమణ, వెంకట నర్సారెడ్డి, శ్రీశైలం, జైపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చేబర్తి, నర్సన్నపేటలో పశువుల చోరీ

**మర్కూక్, ఫిబ్రవరి 9 (ప్రభాతవార్త):**
మండల పరిధిలోని చేబర్తి, నర్సన్నపేట గ్రామాల్లో గుర్తుతెలియని వ్యక్తులు పశువులను చోరీచేసుకెళ్ళిన సంఘటన చోటుచేసుకుంది. మర్కూక్ ఎస్ఐ దామోదర్ తెలిపిన వివరాల ప్రకారం చేబర్తి గ్రామానికి చెందిన గ్యార శ్రీశైలంకు సంబంధించిన రెండు ఎడ్లను, నర్సన్నపేటకు చెందిన గంటి రాజిరెడ్డికి సంబంధించి రెండు ఎడ్లు, ఒక గేదెను వారి వ్యవసాయ పొలాల వద్ద శుక్రవారం రాత్రి కట్టివేయగా గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకెళ్ళారు. దీంతో రైతులు రాజిరెడ్డి, శ్రీశైలంలు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు. సుమారు ఐదు పశువులు రూ.3 లక్షల వరకు ఉంటాయని, మా పశువులు మాకు దొరికే విధంగా చూడాలని రైతులు కోరుతున్నారు.

## మృతుని కుటుంబానికి లక్ష్మీ ఫౌండేషన్ చేయూత

గజ్వేల్, ఫిబ్రవరి 9 (ప్రభాతవార్త):గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 4వ వార్డుకు చెందిన నర్సి చంద్రయ్య అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న లక్ష్మీ ఫౌండేషన్ చైర్మన్, తాజా మాజీ కౌన్సిలర్ మర్కంటి వరలక్ష్మి కనకయ్య బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో 16వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు డాకని బిక్షపతి, 4వ వార్డు అధ్యక్షుడు ఎక్కలదేవి కనకరాజుయాదవ్, 3వ వార్డు అధ్యక్షుడు శ్రీరామ్ మల్లేశం, గజ్వేల్ సాయిలు ు పాల్గొన్నారు.

### భారీగా తరలివచ్చిన భక్తజనం కిటకిటలాడిన మల్లన్న ఆలయం

**కొమురవెల్లి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త** :ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారి క్షేత్రం 4వ వారం సందర్భంగా భక్తుల భారీగా తరలిరావడంతో కిటకిటలాడింది. భక్తులు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకొని పరవశించి పోయారు. గుట్టపై ఉన్న శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకొని పట్నాలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించి ఒడి బియ్యం పోసి మొక్కులు చెల్లించుకున్నారు. గంగరేగు చెట్టు వద్ద ముడుపులు తదితర మొక్కులు తీర్చుకోవడంతో పాటు కొరికలు తీర్చాలని స్వామివారిని వేడుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ఈవో రామాంజనేయులు తగు ఏర్పాట్లు చేసి పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. కార్యక్రమంలో ఎఈవో బుద్ది శ్రీనివాస్, ఆలయ ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్, అలయ సిబ్బంది, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

## స్ఫూర్తిధాయక జీవితాన్ని కొనసాగించాలి

**రేగోడ్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:**రేగోడ్ మండల కేంద్రంలోని జెడ్పీ హై స్కూల్‌లో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. 2001-02 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులు 23 ఏళ్ల పూర్తి కావడంతో సిల్వర్ జూబ్లీ కార్యక్రమాన్ని గురువులతో కలిసి వైభవంగా నిర్వహించారు. ముందుగా పాఠశాల ఆవరణలో సరస్వతీ మాత విగ్రహానికి భక్తి శ్రద్దలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను శాలువాలు, పూలమాలలు, మెమెంటోలతో ఘనంగా సత్కరించారు. 23 సంవత్సరాల తర్వాత వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన 50 మంది పూర్వ విద్యార్థులు అందరూ ఒకే వేదికపై కలుసుకొని అనాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. కలుసుకున్న వారంతా ఒకరిని ఒకరు పలకరించుకొని వారి జీవన స్థితిగతులు పంచుకుని రోజంతా ఆనందంగా గడిపారు. పూర్వ విద్యార్థులు స్ఫూర్తిధాయకమైన జీవితాలను సంతోషకరంగా కొనసాగించాలని ఉపాధ్యాయులు హితవు పలికారు. ఉపాధ్యాయులు పాఠశాలలో పనిచేసిన అనుభవాలను గుర్తు చేసుకున్నారు. వ్యక్తిగత జీవితాలలో కూడా ఆలోచనాత్మకంగా వ్యవహరించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. రేగోడ్ పాఠశాలలో విద్యాప్రమాణాలను పెంపొందించేందుకు అప్పటి టీచర్లు చేసిన కృషి మరువలేనిదని విద్యార్థులు ఉపాధ్యాయులను కొనియాడారు. వారు అందించిన విద్యాబుద్ధుల కారణంగానే ప్రస్తుతం మంచి స్థాయిలో ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాందేవ్, రాజేశ్వర్, నాగేశ్వర్ రావు, నరేందర్, బేతయ్య, విఠల్ రావు, చంద్ర శేఖర్, పీఆర్టీయూ మండల అధ్యక్షుడు అంజిబాబు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.


పూర్వ విద్యార్థుల సమ్మేళనం దృశ్యం

## పద్మశాలీ వనభోజనంలో మాజీ మంత్రి


వన భోజనంలో పాల్గొని మాట్లాడుతున్న మాజీ మంత్రి చంద్రశేఖర్

**జహీరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** పట్టణంలో పద్మశాలీల వన భోజనాల కార్యక్రమానికి మాజీ మంత్రి, నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి డాక్టర్ ఆగమ చంద్రశేఖర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి చంద్రశేఖర్ మాట్లాడుతూపద్మశాలీ కులస్థులకు ప్రభుత్వం అండగ ఉంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వే ద్వార బిసిల్లోని అన్ని కులాల వారికి సమన్యాయం జరుగుతుందని, అందరికి ప్రభుత్వ ఫలాలు అందుతాయాని భరోసా కల్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కండెంనర్సింలు, నాయకులు రాములు నేత, ఐఎన్టియుసిఎఫ్ జిల్లా అధ్యక్షులు రాజ్‌కుమార్, నాయకులు ఎంయసి డైరెక్టర్ శేఖర్, సాంసాన్, రాచయ్య, ఇనాయత్, మోయిజ్, గౌస్‌బాయ్, పద్మశాలిసంఘంఅధ్యక్షులుగడ్డం జనార్ధన్, పద్మశాలికుల ు పాల్గొన్నారు.

## ఘనంగా పిఆర్‌టియు దినోత్సవం


పిఆర్‌టియు ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్న ఉపాధ్యాయులు

**జహీరాబాద్,ఫిబ్రవరి 9,ప్రభాతవార్త:** పట్టణంలోని ఎంఆర్‌సి ఆవరణలో ఆదివారంపిఆర్‌టియుఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఆవిర్భావ దినోత్సవాన్ని పుర్కరించుకుని జండాను ఆవిష్కరించి ఉత్సవాలనుప్రారంభించారు. కార్యక్రమంలో పిఆర్‌టియు టిఎస్ అధ్యక్షులు డాక్టర్ తులసిరామ్ రాథోడ్, జహీరాబాద్ అర్బన్ అధ్యక్షులు శ్రీశైలం, ప్రధాన కార్యదర్శి తుకారామ్ చవాన్, జహీరాబాద్ రూరల్ అధ్యక్షులు ఎస్ బాగయ్య, ప్రధాన కార్యదర్శి యం అశోక్, మొగుడంపల్లి మండల అధ్యక్షులు చందు రాథోడ్, ప్రధాన కార్యదర్శి ఆనంద్, న్యాల్‌కల్ అధ్యక్షులు మురళీధర్, ప్రధాన కార్యదర్శి పాండయ్య, రాయికో డ్ అధ్యక్షులు యాదవులు, కోహీర్ అధ్యక్షులు తిరుమలేష్, ఝరాసంగం అధ్యక్షులునాగయ్యస్వామి,అసోసియేట్ అధ్యక్షులు డి శ్రీనివాస్, నర్సయ్య, అమర్నాథ్‌రెడ్డి, హీరాలాల్ చవాన్,కె ఆనంద్, ప్రసాద్, శేఖయ్య, జి రమేష్, వెంకటేశ్వర్లు, రాచన్న, అర్జున్ చవాన్, రాజ్‌కు మార్, వెంకటేశం, రత్నయ్య, కిషన్ చవాన్,, ప్రతాప్‌కుమార్ పాల్గొని వదవీవిరమణపొందిన ఉపాధ్యాయులను సన్మానించారు

### నేషనల్ మీన్స్ స్కాలర్ షిప్‌కుఎలేందర్‌ఎంపిక

**పాపన్నపేట, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** నేషనల్ మీన్స్ స్కాలర్ షిప్‌కు మండల పరిధిలోని నాగ్సాన్‌పల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతిలో విద్యను ఆర్జిస్తున్న చెల్మటి ఎలేందర్ ఎంపికయినట్లు పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు. ఇటీవల నిర్వహించిన పరీక్షల్లో ఎలేందర్ ప్రతిభ చాటి స్కాలర్ షిప్‌కు ఎంపికైనట్లు పేర్కొన్నారు

## మతి స్థిమితం లేని వృద్ధురాలి మృతి

**పాపన్నపేట, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** మతిస్థిమిత్తం లేని వృద్దురాలు పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయ పరిసరాల్లో శనివారం రాత్రి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం...నల్లగొండ జిల్లా అడవిదేవునిపల్లి మండలానికి చెందిన కట్టమూరి లక్ష్మి కోటేశ్వరి (74) మాఘ అమావాస్యను పురస్కరించుకుని ఏడుపాయల్లో మాఘ స్నానాలు ఆచరించేందుకు వచ్చి తిరిగి ఇంటికి వెళ్లకుండా ఇక్కడే ఉంటూ వస్తోంది. మతిస్థిమిత్తం అంతంత మాత్రంగా ఉన్న లక్ష్మి కోటేశ్వరి శనివారం రాత్రి సయయంలో కానరానిలోకాలకు చేరిపోయింది. విషయం తెలుసుకున్న పాపన్నపేట పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ఆసుపత్రికి తరలించారు. మృతురాలి కుమారుడు త్రివిక్రమ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు.

## మండలాన్ని అన్ని రంగాల్లో తీర్చిదిద్దుతాం..

**షాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** షాబాద్ మండలాన్ని అభివృద్ధి లో అన్ని రంగాల్లో తీర్చిదిద్దుతామని గ్రంథాలయ సంస్థ రంగారెడ్డి జిల్లా చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి అన్నారు. మండలంలోని అంతారం గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనం నిర్మాణంకోసం ఆదివారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన గ్రామపంచాయతీ భవనం కోసం ప్రభుత్వం రూ.20 లక్షలను మంజూరు చేసిందన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రాన్ని అభివృద్ధిలోఅగ్ర భాగాన నిలబెడతామన్నారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, మాజీ ఎంపీటీసీలు వెంకట్ రెడ్డి, అశోక్, చెన్నయ్య, మాజీ సర్పంచులు జనార్దన్ రెడ్డి, శేఖర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, లింగం, బుచ్చయ్య, ప్రభాకర్ రెడ్డి, పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు

## మధుసూదన్ రెడ్డిని కలిసిన గ్రామస్తులు

**షాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** మండలంలోని నానాందార్ ఖాన్‌పెట్ గ్రామానికి చెందిన నేతలు గ్రంథాలయాల సంస్థ రంగారెడ్డి జిల్లా చైర్మన్ మధుసూదన్ రెడ్డిని ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామంలోని చెరువు కట్టపై సిసి రోడ్డు వేయాలని గ్రామంలో స్మశాన వాటిక ఏర్పాటు చేయాలని మాజీ ఎంపిటిసి పొన్న వెంకట్ రెడ్డి, మాజీసర్పంచ్ లింగం, మాజీ ఉప సర్పంచ్ నారాయణరెడ్డిలు కోరారు. ఈ విషయమై మధుసూదన్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. ప్రజల ఆకాంక్ష మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తుందన్నారు. గ్రామస్తులకు అవసరమైన మౌలిక సద్వాల కల్పనకు తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, మాజీ సర్పంచులు జనార్దన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, నాయకుడు శేఖర్ రెడ్డి, పద్మా రెడ్డి, రాజు, మల్లేష్, సురేష్ గౌడ్, వినోద్ గౌడ్, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## పర్సాపూర్ రిటైర్డ్ టీచర్ నిస్వార్థ సేవ

**కొడంగల్ రూరల్ ఫిబ్రవరి 9, ప్రభాతవార్త** :కొడంగల్ మండల కేంద్రంలో పర్సాపూర్ గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయులు, సామాజిక కార్యకర్త తన ఉపాధ్యాయ వృత్తిలో నిస్వార్థంగా పనిచేసే అనేకమంది విద్యార్థులను తీర్చిదిద్దిన గొప్ప మానవతావాది, నిస్వార్ధపరుడు, పాఠశాలను, సమాజంను తన నిత్య జీవితంలో సమభాగంగా పనిచేసి సమాజంలో మానసిక రోగులను, పిచ్చివాళ్లను, అనాధలను, విద్యార్థులను చేరదీసి ఎంతోమందికి సేవలందించిన బస్తా మొగులయ్య సార్ గారి పార్థివదేహానికి పూలమాలలతో నివాళులర్పించిన తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఎరన్ పల్లి శ్రీనివాస్, అంబేద్కర్ సంఘం తాలూకా అధ్యక్షులు యు. రమేష్ బాబు,పట్టణ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు చంద్రశేఖం నాయకులు ఎరన్ పల్లి వెంకటయ్య, అశోక్ కుమార్, వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ జయంతి-వాలీబాల్ పోటీలు

### మాజీ సర్పంచ్ సహకారంతో వాలీబాల్ పోటీలు



: జమ్లా తండాలో వాలీబాల్ పోటీల దృశ్యం

**సిర్గాపూర్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** సంత్ సేవాలాల్ 286వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని ఆదివారం మండల పరిధిలోని జమ్లా తండా తాజా మాజీ సర్పంచ్ దివ్య భారతి చరణ్ సహకారంతో మండల కేంద్రమైన సిర్గాపూర్‌లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో వాలీబాల్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా సేవాలాల్ మహారాజ్ చిత్ర పటానికి పూజా కార్యక్రమాలు నిర్వహించి బంజారా సాంప్రదాయ తలపాగ ధరించి చూపరులను ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో నారాయణఖేడ్ మండల మాజీ ఎంపిపి అధ్యక్షులు రమేష్ చౌహాన్,సిర్గాపూర్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ పాటిల్, మండల విద్యాధికారి నాగారం శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి సభ్యులు రాజుపాటిల్, పీడీలు విఠల్‌నాయక్, విష్ణు, రామారావు, యువకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఓపెన్ తరగతులు ప్రారంభం



ఓపెన్ స్కూల్‌లో పుస్తకాలను అందచేస్తున్న దృశ్యం

**సిర్గాపూర్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన సిర్గాపూర్‌లో ఓపెన్ స్కూల్ స్టడీ కేంద్రంలో ఆదివారం ఓపెన్ స్కూల్ అభ్యాసన తరగతులను మండల విద్యాధికారి, కేంద్రం కో-ఆర్డినేటర్ నాగారం శ్రీనివాస్ ప్రారంభించారు. ఎస్ఎస్‌సి, ఇంటర్మీడియట్ ఓపెన్ తరగతులకు 50 మంది చొప్పున అభ్యాసకులు రిజిస్టర్ అయి ఉన్నారు. రిజిస్టర్ అయిన అభ్యాసకులకు తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగారం శ్రీనివాస్ మాట్లాడుతూ బడిమానేసిన ఉన్నవారు చదువుకునేందుకు ఓపెన్‌స్కూల్‌ఎంతగానో ఉపకరిస్తుందన్నారు. రెగ్యూలర్ విద్య ధృవ పత్రాల్లాగే ఓపెన్ స్కూల్ ధృవపత్రాలు పని చేస్తాయన్నారు. అభ్యా సనకు ధరఖాస్తుల చేసుకునే అవకాశం ఉందని, అందుకు అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని ఎంఈఓ సూచించారు. కార్యక్రమంలో సమా య కో-ఆర్డినేటర్ మారుతి, విషయ నిపుణులు గట్టు రాం చందర్,ముసిలిదార్ మహేందర్, శివకుమార్ స్వామి, ఆరే రవీందర్‌లు పాల్గొన్నారు.

## ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేయండి



సిర్గాపూర్ నుంచి నిర్మిస్తున్న డబుల్ లైన్ రోడ్డు దృశ్యం

**సిర్గాపూర్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన సిర్గాపూర్ నుంచి నియోజవర్గ కేంద్రమైన నారాయణఖేడ్ వరకు డబుల్ లైన్ రోడ్డు పనులు కొనసాగుతున్నందున అక్కడక్కడ రోడ్డు గోతులు పడి ఉన్నాయి. ప్రమాదకర స్థితి ఉన్న ప్రాంతాల్లో ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో వాహన చోదకులు అవస్థలకు గురికావాల్సి వస్తోంది. అటుగా రాత్రి వేళలో ప్రయాణించే ప్రయాణీకులు పడుతున్న పాట్లు చెప్పనలవిగా ఉన్నాయి. ప్రమాదకర ప్రాంతాల్లో ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## సమస్యల పరిష్కారానికి నిరంతర పోరాటం

### ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి ఏసురత్నం



ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి ఏసురత్నంను కలిసిన చిరంజీవి దృశ్యం

**నారాయణఖేడ్ టౌన్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** కార్మిక వర్గాల సమస్యల పరిష్కారానికి నిరంతం పోరాటం చేస్తామని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి ఏసురత్నం అన్నారు. ఆదివారం ఏఐటియుసి నాయకులు చిరంజీవి, ఆనంద్, పాండులు రాష్ట్ర కార్యదర్శి ఏసురత్నంను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏసుర్నతం మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా కనీస వేతనాలు అమలు చేయాలని పోరాటం చేస్తుందని గుర్తు చేశారు. రానున్న రోజుల్లో కార్మికుల సమస్యల పరిష్కరానికి నిరంతం పోరాటం చేస్తామని ఏసురత్నం పేర్కొన్నారు.

## బంక్వెట్ హాల్ ప్రారంభోత్సవంలో మాజీ ఎమ్మెల్యే



బంక్వెట్ హాల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

**నారాయణఖేడ్ టౌన్, ఫిబ్రవరి9, ప్రభాతవార్త:** మున్సిపల్ పరిధిలో వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ సువర్ణ శెట్కార్ నూతనంగా నిర్మించిన వారాహి బంక్వెట్ హాల్ ప్రారంభోత్సవంలో మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి పాల్గొని శెట్కార్ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే వెంట మాజీ జడ్పీటిసి సభ్యులు నరసింహారెడ్డి, మాజీ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ విజయ్ బుజ్జి, మాజీ కౌన్సిలర్ అభిషేక్ శెట్కార్,, ముజామిల్ పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సేట్, మాజీ మార్కెట్ కమిటి డైరెక్టర్ ర్యకల గోపాల్, మాజీ సర్పంచ్ సంగన్న, న్యాయవాది లక్ష్మన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## పండరిపూర్‌ను సందర్శించిన చంద్రశేఖర్‌రెడ్డి

**నారాయణఖేడ్ టౌన్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** మహారాష్ట్రలోని పండరిపూర్‌లో కొలువున్న రుక్మిణి సమేత పాండురంగ స్వామి ఆలయాన్ని ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి దర్శించుకున్నారు. ఆలయంలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా చంద్రశేఖర్‌రెడ్డి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. నియోజకవర్గ ప్రజలు ఆయురోగ్యాలతో, సుఖసంతోషాలత జీవనం సాగేలా ఆశీర్వదించాలనిరుక్మిణపాండురంగస్వామిలను వేడుకున్నట్లు చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు.

# విద్యారంగ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారమే లక్ష్యం



సమావేశంలో మాట్లాడుతున్న టిపిటిఎఫ్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి అశోక్‌కుమార్

**సంగారెడ్డి టౌన్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** విద్యారంగ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారమే తన లక్ష్యమని ఉమ్మడి కరీంనగర్, మెదక్, నిజామాబాద్, అదిలాబాద్ ఉపాధ్యాయ నియోజకవర్గం టిపిటిఎఫ్ అభ్యర్థి వై అశోక్‌కుమార్ అన్నారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో అశోక్‌కుమార్ పాల్గొని ప్రసంగించారు. విద్యారంగ సంక్షేమానికి పాటు పడుతూ ఉపాధ్యాయ ఉద్యమాలకు బాసటగా నిలిచి రాష్ట్రంలో బడుగుబలహీన వర్గాల విద్యార్థులందరికి నాణ్యమైన విద్యా అందేలా కృషి సల్పుతానన్నారు. కమాన్ స్కూల్ విద్యావిధానాన్ని అమలు చేయుటతో పాటు ప్రభుత్వ విద్యా సంస్థలు బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు. సిపిఎస్ విధానం రద్దుకు కృషి చేసి ఉపాధ్యాయులకు ఆమోదయోగ్యమైన ఓపిఎస్ విధానం అమలుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో టిపిటిఎఫ్,, టిఎస్‌యుటిఎఫ్, ఎస్‌సిఎస్‌టియుఎస్, బిటిఎఫ్, మాడల్ స్కూల్, రెసిడెన్షియల్ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయ ఉపాధ్యాయ సంఘాల మద్దతుతో పోటీ చేస్తున్న తనకు మొదటి ప్రదాన్యత ఓట్లు వేసి మద్దతు పలకాలని అశోక్‌కుమార్ వినతి చేశారు. కార్యక్రమంలో ఎపిటిఎస్ నాయకులు సిహెచ్ రాములు, టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు యం సోమశేఖర్, టిఎస్‌యుటిఎఫ్ జిల్లా కోశాధికారి శ్రీనివాస్, ఎస్‌సిఎస్‌టియుఎస్ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి చవాన్ సుభాన్ సింగ్, అధ్యక్షులు దుర్గయ్య, నాయకులు సంజీవయ్య, విజయభాస్కర్, అశోక్, అరుణశ్రీ, సమలత, గీతమాలిని, నాజర్‌పటేల్, మల్లికార్జున్,

# స్థానిక ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి



.మాట్లాడుతున్న మండల అధ్యక్షులు మధన్‌మోహన్‌రెడ్డి

### బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మధన్‌మోహన్‌రెడ్డి

**హుస్నాబాద్‌రూరల్, ఫిబ్రవరి9, ప్రభాతవార్త** బిఆర్ఎస్ పార్టీ నాయకులు రానున్న స్థానిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధంగా ఉండాలని ఆ పార్టీ హుస్నాబాద్ మండల అధ్యక్షులు గంగం మదన్‌మోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం రోజున మండలంలోని పందిల్ల,కూచనపల్లి,బంజేరుపల్లి గ్రామాలలో పార్టీ గ్రామశాఖల కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాలలో ప్రజల సమస్యల పట్ల పార్టీ నాయకులు పోరాటాలు నిర్వహించడంతో పాటు ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిన విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి వారిని చైతన్యం చేయాలన్నారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలకు కాంగ్రెస్‌పై వ్యతిరేకంగా ఉన్నారని ప్రజల వ్యతిరేకతను స్థానిక సంస్థల ఎన్నికల ద్వార తెలిపి ప్రభుత్వం కళ్ల తెరిపించాలన్నారు.స్థానిక ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులను గెలిపించుకునేందుకు ప్రతీ కార్యకర్త సైనికుడిలా పని చేయాలన్నారు.ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశాలలో ఆయా పార్టీల గ్రామశాఖల అధ్యక్షులతో పాటు తదితరులు ఉన్నారు.

## సేవాలాల్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలి

### జిల్లా అధ్యక్షులు జైపాల్‌నాయక్

**చౌటకూరు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** సేవాలాల్ మహారాజ్ జయంతిని దేశ వ్యాప్తంగా సెలవు దినంగా ప్రకటించాలని గిరిజన సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు జైపాల్ నాయక్ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రమైన చౌటకూరులో తనను కలసిన విలేఖరులతో జైపాల్‌నాయక్ మాట్లాడుతూ భారత దేశంలో 15 కోట్ల జనాభాలో బంజారా గిరిజనుల ఆరాధ్యదైవం బాల బ్రహ్మచారి సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని ఫిబ్రవరి 15 జరుపుకుంటామని, అందుకు దేశ వ్యాప్తంగా సెలవు దినంగా ప్రకటించలని సూచించారు. దేశంలోని ప్రతి తండాల్లో భవాని మాత, సేవాలాల్ మహారాజ్ ఆలయాలు ఉన్నాయని, ఆలయాల వద్ద సాంస్కృతిక, సాంప్రదాయ పద్ధతులతో జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకుంటామని, కుటుంబ సభ్యులతో కలిసి ఆనందోత్సవాలతో జయంతిని జరుపుకునేందుకు సెలవు దినంగా ప్రకటించాలని జైపాల్‌నాయక్ కోరారు. సికెఆర్ పి-2: ఆర్థిక సహాయం అందచేస్తున్న ఆశా వర్కర్ భాగ్యలక్ష్మి

## ఆర్థిక సహాయం చేసిన ఆశా వర్కర్

**చౌటకూరు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఉప్పరిగూడెం గ్రామంలో నిరుపేద సెల్పీ శెట్టి రాములు శనివారం రాత్రికి అనారోగ్యంతో కానరాని లోకాలకు చేరిపోవడంతో అంతిమ సంస్కారాలకై ఆశా వర్కర్ భాగ్యలక్ష్మి ప్రతి మహిళ చేయి చేయి కలిపేలా చేసి తలా కొంత డబ్బులను పోగు చేసుకుని 4వేల రూపాయలను బాధిత కుటుంబానికి అందచేశారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆర్డినెన్స్ జడ్పీహెచ్ఎస్‌లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరుపుకుంటున్న

**కంది, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం 2004-05 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. నాడు విద్యాబుద్ధులు, పాఠాలు నేర్పించిన ఉపాధ్యాయులను సమ్మేళనానికి ఆహ్వానించి ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు అందుకున్నారు. రెండు దశాబ్దాల తరువాత ఒక చోట కలుసుకున్న పూర్వ విద్యార్థులు నాటి జ్ఞాపకాలను నెమరేసుకుంటూ ఆనందోత్సవాలతో రోజును గడిపారు.

## బిఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పని చేయాలి



మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకుల దృశ్యం

**ధూళిమిట్ట, ఫిబ్రవరి9, ప్రభాతవార్త** :మండలంలోని తోర్నాల గ్రామంలో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం రోజున బిఆర్ఎస్ పార్టీమండల అధ్యక్షులు మందయాదగిరి ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలతో సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపేలక్ష్యంగా ప్రతీ కార్యకర్త పని చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో క్లస్టర్ ఇంచార్జీ పూర్మ వెంకట్‌రెడ్డి,పిఎసిఎస్ చైర్మెన్ నాగిళ్ల తిరుపతిరెడ్డి,మాజీ ఎంపిటిసి ఆకుల యాదగిరి, గ్రామశాఖ అధ్యక్షులు మల్లేశం, నాయకులు బిక్షపతి,సాగర్, వెంకట్‌గౌడ్, రాజు,కనుకయ్యతో పాటు ఉన్నారు.

## నాచగిరి క్షేత్రంలో భక్తుల సందడి



స్వామివారి దర్శనం కోసం బారులుతీరిన భక్తులు

**వర్గల్, ఫిబ్రవరి9 (ప్రభాతవార్త):** వర్గల్ మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన నాచగిరి శ్రీ లక్ష్మీనృసింహ్మాస్వామి క్షేత్రంలో ఆదివారం భక్తులతో సందడి నెలకొంది. ఆదివారం సెలవు కావడంతో వివిధ ప్రాంతాల నుండి పెద్దసంఖ్యలో తరలివచ్చిన భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారి సన్నిధిలో 6 స్వామివారి కళ్యాణాలు, 28 సత్యనారాయణస్వామి వ్రతాలు, 14 అభిషేకములు నిర్వహించడం జరిగింది. ఆలయానికి తరలివచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ సిబ్బంది సుధాకర్, నరేందర్‌లు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**మర్కుక్, ఫిబ్రవరి9 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని దామరకుంట గ్రామానికి



మృతుని కుటుంబాన్ని పరామర్శిస్తున్న తాజా మాజీ ప్రజాప్రతినిధులు

చెందిన బచన నర్సయ్య అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న తాజా మాజీ ఎంపిపి పాండుగౌడ్, తాజా మాజీ జెడ్‌పిటిసి యెంబరి మంగమ్మ రాంచంద్రం, మాజీ వైస్ ఎంపిపి బాల్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డిలు ఆదివారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలుపడంతో పాటు ఆర్థిక సహాయం అందజేశారు. వారివెంట మాజీ ఎంపిటిసి కృష్ణయాదవ్, తాజా మాజీ సర్పంచ్ గాయత్రి బాల్‌నర్సయ్య, పత్తి బాబు, ఉపసర్పంచ్ ఆంజనేయులు, లింగ యాదగిరి, లక్ష్మణ్, జె.రాజు, జె.మల్లేష్, టి.సత్తయ్య తదితరులు ఉన్నారు.

## అంబేద్కర్ సంఘం నూతన అధ్యక్షునిగా గూడూరి నరేష్



నూతన అధ్యక్షుడు నరేష్‌కుమార్‌ను సన్మానిస్తున్న అంబేద్కర్ సంఘం నాయకులు

**గజ్వేల్ టౌన్, ఫిబ్రవరి 9 (ప్రభాతవార్త):** ఆర్‌అండ్ఆర్ కాలనీ పల్లెపహాడ్ గ్రామంలో ఆదివారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ సంఘం అధ్యక్ష ఎన్నికలు నిర్వహించడం జరిగింది. ఈ ఎన్నికల్లో 45ఓట్ల మెజార్టీతో గూడూరి నరేష్‌కుమార్ నూతనఅధ్యక్షునిగాఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నరేష్ కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో గెలిపించిన వారికి ధన్యవాదాలు తెలిపారు. అంబేద్కర్ ఆశయసాధన కోసం నిరంతరం పోరాటం చేస్తానని, గ్రామ ప్రజలకు అన్నివిధాలా ముందుంటానని తెలిపారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి వాళులర్పించారు.మాజీజెడ్ పిటిసి రాములు, మాజీవార్డు మెంబర్లురాజు,బాబు,ఎమ్మార్పీఎస్‌నాయకులుశ్రీకాంత్, కరుణాకర్, బాబు,రాజు, ప్రవీణ్‌కుమార్, మాజీ అధ్యక్షులు రాజు, దుర్గయ్య, తాజామాజీ అధ్యక్షుడు కరుణాకర్‌తో పాటు అంబేద్కర్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# అల్లాదుర్గం మండల సగర సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు

**అల్లాదుర్గం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** అల్లాదుర్గం మండల సగర సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం నాడు ఎన్నుకున్నారు. సగర సంఘం జిల్లా అధ్యక్షుడుసందిలసాయిలు సగర ఆధ్వర్యంలో జరిగిన మండల సమావేశంలో మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సగర సంఘం మండలఅధ్యక్షులుగా ఉప్పరిసాయిలు సగర (వెంటరావుపేట్), ఉపాధ్యక్షులుగా ఉప్పరివెంకటరామయ్య సగర (రెడ్డిపల్లి), ప్రధాన కార్యదర్శిగా సందిల సత్తయ్య సగర (అప్పాజిపల్లి), సంయుక్త కార్యదర్శిగా ఉప్పరి మల్లేశం సగర (రెడ్డిపల్లి), కోశాధికారిగా ఉప్పరి రాజు సగర (వెంకటరావుపేట్), ప్రచార కార్యదర్శిగా ఉప్పరి బేతయ్య సగర (అల్లాదుర్గ్), కార్యవర్గ సభ్యులుగా ఉప్పరి భూదయ్య సగర (వెంకటరావుపేట్), ముఖ్య సలహాదారులుగా చెట్టుకింది నర్సయ్య సగర, చెట్టుకింది పెద్దలక్ష్మయ్య సగర (అప్పాజిపల్లి) లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షులు సందిల సాయిలు సగర తెలిపారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ జిల్లాలోని సగరులు ఉండే అన్నిమండలాలలోత్వరలోనే నూతన కార్యవర్గాలను ఏర్పాటు చేస్తామన్నారు. సగర యువజన సంఘం మండల అధ్యక్షులుగా మర్క సాయిలు సగర (అప్పాజిపల్లి), ఉపాధ్యక్షులుగా ఉప్పరి సత్యనారాయణ సగర (వెంకటరావుపేట్), ప్రధాన కార్యదర్శిగా ఉప్పరి చంద్రమోహన్ సగర (రెడ్డిపల్లి), సంయుక్త కార్యదర్శిగా ఉప్పరి రవి సగర (వెంకటరావుపేట్), కోశాధికారిగా శెంకురి విఠల్ సగర (అప్పాజిపల్లి), ప్రచార కార్యదర్శిగా ఉప్పరి నర్సింలు సగర (వెంకటరావుపేట్), కార్యవర్గ సభ్యులుగా ఉప్పరి ప్రభు సగర (వెంకటరావుపేట్), ముఖ్య సలహాదారులుగా ఉప్పరి చిరంజీవి సగర (రెడ్డిపల్లి) లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సగర సంఘం జిల్లా కోశాధికారి ధ్యాప బాలకిషన్ సగర, ఉపాధ్యక్షులు ధన్నారం అడివయ్య సగరతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన సగర సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ బాధ్యత అందరిది

### -టిఎస్ చాప్టర్ నేషనల్ సేఫ్టీ చైర్మన్ రాజగోపాల్



బిహెచ్ఈఎల్‌లో చిత్రలేఖనం చేస్తున్న విద్యార్థులను పరిశీలిస్తున్న చైర్మన్ రాజగోపాల్

**రామచంద్రాపురం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** పర్యావరణ పరిరక్షణ, భద్రత నియమాలు ప్రతి ఒక్కరు భాగస్వాములు అయితేనే భారత దేశం కాలుష్యానికి దూరంగా ఉంటుందని డైరెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ తెలంగాణ, తెలంగాణ చాప్టర్ నేషనల్ సేఫ్టీ కౌన్సిల్ చైర్మన్ రాజగోపాల్ అన్నారు. ఆదివారం బీహెచ్ఈఎల్ కమ్యూనిటీ సెంటర్‌లో పర్యావరణ పరిరక్షణపై గృహిణుల భద్రతపై నిర్వహించిన చిత్రలేఖనం, వ్యాసరచన పోటీల కార్యక్రమానికి రాజ్‌గోపాల్ ముఖ్య అతిథిగా హాజరయి పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థులతో మాట్లాడుతూ మంచి చిత్రాలు గీసిన విద్యార్థులకు హైద్రాబాద్‌లోని రవీంద్రభారతిలో మార్చి 4వ తారీఖున నిర్వహించే కార్యక్రమంలో బహుమతులు అందచేస్తామన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, పోటీలపై ఆసక్తి కనబర్చాలని రాజ్‌గోపాల్ సూచించారు. కార్యక్రమంలో జాతీయ భద్రత కౌన్సిల్ కోశాధికారి బి సత్యబాబు, డిప్యూటీ చీఫ్ ఇన్స్‌పెక్టర్ గౌరీ శంకర్, బిహెచ్ఈఎల్ జీఎం హెచ్ఆర్ ప్రవీణ్‌కుమార్, శ్రీనివాసరావు, విజయసాగర్, అరవింద్ కుమార్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## నామస్మరణతో దద్దరిల్లిన ఏడుపాయల గుట్టలు



అమ్మవారి దర్శనానికి బారులు తీరిన భక్తుల దృశ్యం

**పాపన్నపేట, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** ఏడుపాయల వనదుర్గ ఆలయ పరిసరాలు ఆదివవారం భక్తుల అమ్మవారి నామస్మరణతో దద్దరిల్లాయి. ఆలయానికి చేరుకున్న భక్తులు తమ మొక్కుబడిల బాగంగా అమ్మవారిని తలనీలాలు సమర్పించి మంజీర పాయల్లో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారికి బోనాలు సమర్పించి ఒడిబియ్యం నింపి కుంకుమార్చన పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న భక్తులు ఆలయ అర్చకులు శంకర శర్మ, పార్థివ శర్మ, మురళీధర్, రాజశేఖర్‌లు వేద మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు ఆలయానికి చేరుకున్న భక్తులు అమ్మవారి దర్శనానికి ఇబ్బందులు పడకుండా ఆలయ ఈఓ చంద్రశేఖర్, ఆలయ సిబ్బంది రవి కుమార్, సూర్య శ్రీనివాస్, శ్యామ్, ప్రతాపరెడ్డి, నర్సింలు, వరుణాచారి, భత్తిని రాజు, యాదగిరి, శ్రీకాంత్‌లు తగు సౌకర్యాలు కల్పించారు.

## నల్లపోచమ్మను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే



బోరంచ నల్లపోచమ్మను దర్శించుకుంటున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

**మనూర్, ఫిబ్రవరి9, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బోరంచలో కొలువున్న నల్లపోచమ్మ తల్లి ఆలయాన్ని ఆదివారం మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న మాజీ ఎమ్మెల్యే ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆలయంలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా మాజీ ఎమ్మెల్యే ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు మాజీ ఎమ్మెల్యేక ఆశీర్వచనాలు చేసి శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందచేశారు. మాజీ ఎమ్మెల్యే వెంట మాజీ జడ్పీటిసి సభ్యులు నరసింహారెడ్డి, మండల పార్టీ అధ్యఓఉలు విఠల్‌రావు పాటిల్, న్యావాది లక్ష్మణ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారని ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే



నామకరణ మహోత్సవంలో చిన్నారని ఆశీర్వదిస్తున్న మాజీ ఎమ్మెల్యే

**మనూర్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బాదల్‌గామ గ్రామానికి చెందిన శంకర్‌గౌడ్ కుమార్తె నామకరణ మహోత్సవానికి మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. మాజీ ఎమ్మెల్యే వెంట మాజీ జడ్పీటిసి సభ్యులు నరసింహారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు విఠల్‌రావుపాటిల్,న్యాయవాది లక్ష్మణ్‌రావు, అశోక్ పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




చౌటుకూరు జడ్పీహెచ్ఎస్‌లో ఆత్మీయ సమ్మేళనం జరుపుకుంటున్న విద్యార్థులు

**చౌటకూరు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన చౌటుకూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం 2004-05 విద్యాసంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు ఆత్మీయ విద్యార్థి సమ్మేళనం కార్యక్రమాన్ని ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. నాడు విద్యాబుద్ధులు నేర్పి పాఠశాలు చెప్పిన ఉపాధ్యాయులను ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి పూర్వ విద్యార్థులు ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. కార్యక్రమ ప్రారంభానికి ముందు అక్షర స్వరూపిణి శ్రీ సరస్వతి మాత చిత్ర పటానికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. నాటి జ్ఞాపకాలను పూర్వ విద్యార్థులు నెమరేసుకుంటూ ఉల్లాసంగా రోజును గడిపారు.

